# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 32 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 12 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




ఎన్‌డిఏ కూటమి

## 400 సీట్లు గెలుస్తోంది

కాంగ్రెస్‌కు ప్రతిపక్షహోదా కూడా దక్కదు

ఒడిషా ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి

2లో..



పార్లమెంట్ ఎన్నికలకు

## కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

నిష్పక్షపాతంగా నిర్వహించడానికి విస్తృతమైన ఏర్పాట్లు

మీడియాకు తెలంగాణ డీజీపీ రవిగుప్తా వెల్లడి

హైదరాబాద్, మే 11 (ప్రభాత ఉదయం): పార్లమెంట్ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని తెలంగాణ డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లను చేశామన్నారు. ఎన్నికల్లో భద్రత నిమిత్తం 73 వేల 414 సివిల్ పోలీసులు, 500 తెలంగాణ స్పెషల్ పోలీస్ బలగాలు,164 కంపెనీల సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్, తమిళనాడుకు చెందిన మూడు స్పెషల్ ఆర్మ్ ఫోర్స్, 7000 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన హోంగార్డులు ఎన్నికల భద్రత విధుల్లో ఉంటారని చెప్పారు. అక్రమ మద్యం రవాణాను నిరోధించడానికి ప్రత్యేకంగా మొబైల్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు డీజీపీ రవిగుప్తా. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక జరిపిన తనిఖీల్లో 184 కోట్ల విలువైన నగదు మద్యం డ్రగ్స్ పట్టుబడ్డాయన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికల పర్యవేక్షణ కొరకు డీజీపీ కార్యాలయంలో ప్రత్యేక ..మిగతా 2లో

బీజేపీది

# విభజించు పాలించు విధానం

రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నాలు.. పేదల కోసం కంటితుడుపు చర్యలు

అసెంబ్లీలో మాదిరే పార్లమెంట్‌లోనూ కాంగ్రెస్‌కు ఓటేయాలి

తాండూరు సభలో ప్రియాంక పిలుపు

పార్లమెంట్‌లో కాంగ్రెస్ బలం పెరగాలన్న ఎం రేవంత్



తాండూరు, మే 11 (ప్రభాత ఉదయం): రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగించాలని దేశంలో ప్రయత్నం జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో పేదలను ఆదుకునే పథకాలేవీ ఉండవని చెప్పారు. రైతుల, నిరుపేదలు, మహిళల కోసం ఆ ప్రభుత్వం ఏమీ చేయదన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో గ్యాస్ సిలిండర్ రూ.1200 ఉందని, తెలంగాణలో రూ.500కే ఇస్తున్నామని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ప్రియాంక ప్రసంగించారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. భాజపా పాలనలో పేదలపై వేసే పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. పేద రైతులు రూ.50 వేలు, రూ.లక్ష రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారికి రుణమాఫీ చేసేందుకు భాజపా సర్కార్ అంగీకరించదు. కానీ, బడా వ్యాపారులకు మాత్రం భాజపా సర్కార్ రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసింది. కీలకమైన సంస్థలను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని ఆడిస్తోంది. ప్రజలు ఎలా బతుకుతున్నారో తెలుసుకునే ప్రయత్నాన్ని మోదీ ఎప్పుడూ చేయరు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం వచ్చి ధర్మం అనే నినాదం ఎత్తుకుంటారు. ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టి ఓట్లు వేయించుకుంటారు. కాంగ్రెస్‌పై భాజపా నేతలు ఎన్నో అబద్ధాలు చెప్తున్నారు. కాంగ్రెస్ కొందరి ఆస్తులు గుంజుకొని ..మిగతా 2లో



ముగిసిన ప్రచారం ..

## 144 సెక్షన్ అమలు

హైదరాబాద్, మే 11 (ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నిక నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. ఆ తరవాత తెలంగాణ రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఆరు గంటల నుంచి ప్రచారం చేయొద్దని తేల్చి చెప్పారు. జూన్ 1వ తేది సాయంత్రం 6.30 నిమిషాల వరకు 144 సెక్షన్ ఉంటుందని వివరించారు. మే 13వ తేదీన కొన్ని సంస్థలు సెలవు ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఆ రోజు సెలవు ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్, హోటళ్లలో ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు వెళ్లి పోవాలని వికాస్ రాజ్ సూచించారు. పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. 160 కేంద్ర కంపెనీల బలగాలు రాష్ట్రంలో ఇప్పటికే మొహరించాయని వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి 20 వేల పోలీస్ బలగాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని వివరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 232 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ ఉంటుందని, వాటిని సీఈఓ ఆఫీస్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుందని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రూ.320 కోట్ల నగదు ఇప్పటి వరకు సీజ్ చేశామని వివరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై 8600 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. లక్ష 90 వేల మంది పోలింగ్ విధుల్లో పాల్గొంటున్నారని వివరించారు. వచ్చే 48 గంటల పాటు వచ్చే ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని వివరించారు. బల్క్ మెసేజ్‌లు సాయంత్రం 6 గంటల నుంచి ఆపాలని తేల్చి చెప్పారు. లక్ష 88 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇప్పటి వరకు పోల్ అయ్యాయని తేల్చి చెప్పారు. 21 వేల 680 మంది ఓటర్లు హోం ఓటింగ్ వేసుకున్నారని వికాస్ రాజ్ తెలిపారు. 328 పోలింగ్ కేంద్రాలను ఏజెన్సీ ఏరియాల్లో ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూడు పోలింగ్ కేంద్రంలో అత్యల్ప ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇక పోలింగ్‌కి ఒక్క రోజు మాత్రమే సమయం ఉంది. ఎన్నికలకు ..మిగతా 2లో


ఐదేళ్లలో తెలంగాణకు

## లక్షల కోట్ల నిధులు

మిగులు బడ్జెట్ రాష్ట్రం ఇప్పుడు అప్పులపాలు

తెలంగాణలో 10 ఎంపీ సీట్లు తప్పక గెలుస్తున్నాం

డియా సమావేశంలో అమిత్ షా వెల్లడి



హైదరాబాద్, మే 11 (ప్రభాత ఉదయం): మిగులు బడ్జెట్ రాష్ట్రం తెలంగాణ ఇప్పుడు అప్పులపాలం య్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విమర్శించారు. గతంలో భారాస అప్పులు చేసినట్లే కాంగ్రెస్ కూడా చేస్తోందని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్లలో తెలంగాణకు రూ.లక్షల కోట్ల నిధులు ఇచ్చామని చెప్పారు. మరోసారి కేంద్రంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం. తెలంగాణలో 10 ఎంపీ సీట్లు తప్పక గెలుస్తున్నాం. 11 చోట్ల విజయావకాశాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 400 సీట్లు వస్తాయని మాకు పూర్తి విశ్వాసం ఉంది. మోదీ ప్రధానిగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. మోదీ పాలనలో ఉగ్రవాద దాడులు లేవు. తెలంగాణలో రామగుండం ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ నిర్మించాం. సమ్మక్క- సారక్క గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేశాం. ఇలా ఎన్నో కీలక సంస్థలను నెలకొల్పాం. తెలంగాణ ప్రభుత్వ స్టీరింగ్ ఇప్పటికీ ఓవైసీ చేతిలోనే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకావడం లేదు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు. అదీ లేదు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి.. ఇవ్వలేదు. కౌలు రైతులకు రూ.15వేల ఆర్థిక సాయం లేదు. విద్యార్థులకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. భాజపా ప్రభుత్వం రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. నా వీడియోను ఎడిట్ చేసి తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ వస్తే.. మళ్లీ ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తారని అమిత్ షా అన్నారు.

ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే

## కేసీఆర్‌దే రాజ్యం

పార్లమెంటులో మన గళం వినిపించాలి

హుజూరాబాద్ ప్రచారంలో కేటీఆర్ పిలుపు



కరీంనగర్, మే 11 (ప్రభాత ఉదయం): తెలంగాణ కోసం కొట్లాడేటోళ్లు పార్లమెంటులో ఉండాలని, మన గళం వినిపించాలంటే బిఆర్ఎస్ ఎంపిలు గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ నుంచి బి. వినోద్‌ను గెలిపిస్తే గట్టిగా కొట్లాడుతాడని అన్నారు. అలాగే బిఆర్ఎస్ ఎంపిలు ఎక్కువమంది గెలిస్తే మళ్లీ కెసిఆర్ రాజ్యం వస్తుందని అన్నారు. ఇప్పుడు పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ జరుగుతోందని కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో బండి సంజయ్ ..మిగతా 2లో



## మోడీకి రీప్లేస్‌మెంట్ లేదు

రిటైటర్‌మెంట్ కూడా లేదు

కేజ్రీ వ్యాఖ్యలకు అమిత్ షా ఖండన

న్యూఢిల్లీ, మే 11 (ప్రభాత ఉదయం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి రీప్లేస్‌మెంట్ అనేదే లేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. మోదీ త్వరలోనే రిటైర్ అవుతారని, ఆయన స్థానంలో అమిత్‌షాను తదుపరి ప్రధానిని చేయనున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ సుప్రీం అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా కొట్టిపారేశారు. 'ఇండియా' కూటమికి ఎలాంటి శుభవార్త లేనందున ఇలాంటి అబద్ధాలను ప్రచారం చేస్తోందని, అబద్ధాలతో వారు ఎన్నికల్లో ..మిగతా 2లో

## రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి లక్ష్యం



రిజర్వేషన్లు తొలగించడమే కర్తవ్యం

బిజెపి వస్తే మళ్లీ నిరంకుశ విధానాలు

హిందూ-ముస్లింలు కొట్లాడుంటే ఆనందించే పార్టీ

పటాన్చెరు ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

హైదరాబాద్, మే 11 (ప్రభాత ఉదయం): దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో భాజపా ఈ ఎన్నికల్లో ముందుకెళ్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. పటాన్‌చెరులో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. లక్ష మెజారిటీతో మధును గెలిపించాలని కోరారు. బిజెపికి పిచ్చిపట్టిందని,హిందూ ముస్లింలు పొడుకుని రక్తం పారిస్తే తద్వారా ఆ పార్టీ సీట్లను ..మిగతా 2లో

# బీజేపీది విభజించు పాలించు విధానం

**మొదటి పేజీ తరువాయి...**



మరో వర్గానికి ఇస్తుందని భాజపా దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మోదీ దానిని రాయలేదు. మన పూర్వీకులు ఎంతో కృషి చేసి భావితరాల కోసం రూపొందించారు. రాజ్యాంగమే మనకు ఎన్నో అవకాశాలు కల్పించింది. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది రాజ్యాంగం మాత్రమే. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని మరోసారి చాటి చెప్పాలి. ఈ రాష్ట్రానికి భాజపా ఏం చేసిందో అడగాలి. ఈ ప్రాంతం ఎంతో సుభిక్షమైనది. తెలంగాణ ప్రజలు ఎంతో కృషి చేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నారు. భాజపా అబద్దాలు నమ్మి.. మోసపోయేది లేదని చాటి చెప్పాలి' అని ప్రియాంక పిలుపునిచ్చారు. దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని ప్రియాంకగాంధీ అన్నారు. గడిచిన పదేళ్లలో మోదీ సర్కార్ బడా వ్యాపారుల కోసం మాత్రమే పనిచేసిందన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం మోదీ ప్రభుత్వం ఏనాడు పనిచేయలేదని విమర్శించారు. వాస్తవాలు తెలియకుండా మీడియాను మేనేజ్ చేస్తున్నారని ఫైరయ్యారు. గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ప్రియాంకగాంధీ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందని.. బిజెపి కుట్రను అడ్డుకోవాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రియాంక గాంధీ చెప్పారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రాజేసి రాజకీయాలు చేసి, బీజేపీ సీట్లు నెగ్గే ప్రయత్నం చేస్తుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పటాన్ చెరు ప్రాంతానికి గోదావరి జలాలు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. మాదిగల వర్గీకరణతో పాటు ముదిరాజులను బీసీ-డీ గ్రూప్ నుంచి బీసీ-ఏ గ్రూప్ లోకి మార్చాలన్నా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ అగ్రనేతలు చెబుతున్నారని, రాజ్యాంగాన్ని సైతం మార్చే యోచనలో బీజేపీ ఉందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి అవకాశాలు పెరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రానికి వచ్చినా కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకపోగా, ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం మాత్రం చేశారని విమర్శించారు. ల్గ÷తులకు రుణమాఫీ చేసి వారి రుణం తీర్చుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా వెనుకబడిందని, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు నెగ్గాలన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర సభలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డిని చేపట్టింది కాంగ్రెస్ పార్టీ అని, కానీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎన్నిసార్లు అడిగినా పాలమూరు ఎ÷-జాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ జాతీయ హోదా ఇవ్వలేదని ఆరోపించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ప్రజలను రేవంత్ రెడ్డి కోరారు. పార్లమెంట్ లో మన బలం పెరిగితే ప్రాజెక్టులకు జాతీయ హోదా, తెలంగాణ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. రైల్వే కోచ్, ఐటీఐఆర్ కారిడార్, బయ్యారం ఉక్కు కర్మాగారం అడిగినా కేంద్రం ఇవ్వలేదన్నారు. రైతు భరోసా కింద రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిధులు ఇవ్వలేదు, కాలేజీలు ఇవ్వలేదు, ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని, కేంద్రం తెలంగాణకు కేవలం గాడిద గుడ్డు ఇచ్చిందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ఎ÷-జాజెక్టుకు జాతీయ హోదా అడిగినా కేంద్రం ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. రంగారెడ్డి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ పడావు పెట్టిందని విమర్శించారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వే కోచ్, ఐటీఐఆర్ కారిడార్ అడిగితే బీజేపీ ఇవ్వలేదని.. బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు అని విమర్శించారు. రైతు రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



## ఎన్డీఏ కూటమి 400 సీట్లు గెలుస్తోంది

భువనేశ్వర్, మే 11 (ప్రభాత ఉదయం): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ప్రధాని మోడీ ఘాటుగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మే ఒడిశాలో కీలకమైన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లలో ఎన్డీయే గెలువనుందని, విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు. 'జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్‌కు విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా రావు. 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి' అని మోదీ అన్నారు. ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనమీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 ఏళ్ల క్రితం ఈరోజే అటల్ బిహార్ వాజ్‌పేయి ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణమైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్ దగ్గర కూడా అణుశక్తి ఉందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్‌సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించలేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజల ఓటు చాలా ముఖ్యమని, మీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బీజేపీ అభ్యర్థి విజయానికి సహకరించాలని మోదీ పిలుపునిచ్చారు. పాకిస్తాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయంటూ కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఇప్పటికే వర్చువల్‌గా చనిపోయిన ఈ వ్యక్తులు.. ఇప్పుడు భారతదేశ ఆత్మని కూడా చంపేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. సొంత దేశ ప్రజలనే భయపెట్టేందుకు కాంగ్రెస్ (అనీనిణస।బబ) కొత్త మార్గాల్ని వెతుకుతోందంటూ ఆరోపించారు. పాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నా.. వాటిని ఉంచుకోవాలా? వద్దా? అనే దీనస్థితిలో ఆ దేశం ఉందంటూ సెటైర్లు వేశారు. ఒడిశాలోని కంధమాల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ పదే పదే తన సొంత దేశాన్ని భయపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి కాబట్టి, ఆ దేశాన్ని గౌరవించాలని వాళ్లు చెప్తున్నారు. చచ్చిన శవంలా మారిన ఈ వ్యక్తులు భారతదేశ ఆత్మను సైతం చంపుతున్నారు. పాకిస్తాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొచ్చు కానీ, వాటిని ఎలా ఉంచుకోవాలో వారికి తెలియడం లేదు. తమ బాంబులను విక్రయించేందుకు వాళ్లు కొనుగోలుదారుల కోసం వెతుకుతున్నారు. కానీ.. ఆ బాంబుల నాణ్యత గురించి ప్రజలకు తెలుసు కాబట్టి, వాటిని కొనేందుకు ఎవ్వరూ ముందుకు రావడం లేదు' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. గత 60 ఏళ్లుగా జమ్మకశ్మీర్ (ఏజీపపబీ ఐజీబతపతిస) ప్రజలు తీవ్రవాదాన్నిఎదుర్కొన్నారని, అందుకు కారణం కాంగ్రెస్ అని ఆరోపణలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో దేశం అనేక ఉగ్రదాడుల్ని చూసిందని.. ఉగ్రవాద సంస్థలతో వాళ్లు సమావేశాలు నిర్వహించడాన్ని మన దేశం ఎప్పటికీ మర్చిపోదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 26/11 దాడుల తర్వాత ఆ ఘటనపై వాళ్లు దర్యాప్తు ప్రారంభించే ధైర్యం చేయలేదని, దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై కూడా చర్యలు తీసుకునే సాహసం చేయలేక పోయారని చెప్పారు. అలా చేస్తే.. తమ ఓటు బ్యాంకుపై ప్రభావం పడుతుందని ఇండియా కూటమి నేతలు భావించేవాళ్లని అన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 స్థానాలు దాటుతుందని ఉద్ఘాటించిన ఆయన.. కాంగ్రెస్‌కి 50 సీట్లు కూడా రావని, వారికి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని చెప్పుకొచ్చారు.

## పార్లమెంట్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. చివరి ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌కు చేరేంతవరకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని అన్నారు. శనివారం డీజీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ రవిగుప్తా మీడియాతో మాట్లాడుతూ... మద్యం అక్రమ రవాణాను నిరోధించడానికి ప్రత్యేకంగా మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశామని వివరించారు. మార్చి 16న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక జరిపిన తనిఖీల్లో రూ. 184 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్ పట్టుబడ్డాయన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా 34,526 మందిని బైండోవర్ చేశామని అన్నారు. పోలింగ్ పక్రియకు ఆటంకం కలిగిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల పర్యవేక్షణ కొరకు డీజీపీ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. చివరి ఈవీఎం స్టాం÷-రగ్ రూముకు చేరేంతవరకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని డీజీపీ రవిగుప్తా పేర్కొన్నారు.



## రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

గెలుచుకోచూస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెదక్ ప్రాంతంలో మౌళిక వసతులు సరిగా లేవని, ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ జరగాలన్న, ముదిరాజ్ కులస్తులను బిసి-డి గ్రూప్ నుంచి బిసి-ఏ గ్రూపులోకి మారాలన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలని భాజపా యత్నిస్తోందని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలుంటేనే పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. భారాస హయాంలో పటాన్‌చెరు ప్రాంతంలో అభివృద్ధి జరగలేదన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫ్రంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. పటాన్ చెరు ఒక మినీ ఇండియా అని అన్నారు. అన్ని కులాలు,మతాలకు అతీతంగా దేశానికే ఉత్పత్తిని అందిస్తోంది పారిశ్రామిక వాడ. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ నీళ్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి వేలాద మంది రైతులను మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లో నిండా ముంచిన దుర్మార్గుడని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా ఉంటూనే కేసీఆర్ మళ్లీ ఎంపీగా కొట్లాడటం విడ్డూరమన్నారు. వందల కోట్ల రూపాయలు కేసీఆర్‌కు, హరీశ్ కు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకు ఇచ్చేందేమీ లేదన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..ఇవేవీ తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. బీజేపీ హిందూ,ముస్లీం ఒట్లను చీల్చి రక్తంలో ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మెదక్ అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు రావాలన్నారు. నీలం మధును మెదక్ నుంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల గొంతుకును పార్లమెంట్ కు పంపించాలని పిలుపు నిచ్చారు.

## మోడీకి రీప్లేస్‌మెంట్ లేదు

**మొదటి పేజీ తరువాయి...**



గెలవలేరని అన్నారు. బీజేపీ గెలిస్తే అమిత్‌షాను ప్రధానమంత్రిగా చేస్తారంటూ కేజ్రీవాల్ శనివారంనాడు వ్యాఖ్యానించిన కొద్ది గంటలకే అమిత్‌షా స్పందించారు. 'తూర్పు, పశ్చిమ, ఉత్తరాది, దక్షిణాది, ఈశాన్య ప్రాంతాలకు చెందిన వారితో సహా దేశ ప్రజలంతా మోదీ వెంటే ఉన్నారు. బీజేపీ 400కు పైగా సీట్లు గెలుచుకుంటుందని, మోదీ మూడోసారి ప్రధానమంత్రి అవుతారని ఇండియా కూటమి నేతలకు బాగా తెలుసు. దీంతో ఈ తరహా అపోహలను వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను. బీజేపీ రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఏదీ లేదు. 2029 వరకూ మోదీనే ప్రధానిగా కొనసాగుతారు. ఆ తర్వాత వచ్చే ఎన్నికలకు కూడా ఆయనే సారథ్యం వహిస్తారు. ఇందులో ఎలాంటి అయోమయానికి తావు లేదు. ఇండియా కూటమికి చెప్పుకోదగిన వార్త అంటూ ఏదీ లేకపోవడంతో ఇలాంటి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలతో వారు ఎన్నికల్లో గెలవలేరు' అని అమిత్‌షా స్పష్టం చేశారు. కేజ్రీవాల్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంపై అమిత్‌షా స్పందిస్తూ, ఎన్నికల ప్రచారం కోసం ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చారని చెప్పారు. తనను అరెస్టు చేయడం తప్పని ఆయన చేసుకున్న విజ్ఞప్తితో సుప్రీంకోర్టు ఏకీభవించలేదని తెలిపారు. జూన్ 1వ తేదీ వరకూ మధ్యంతర బెయిల్ ఇచ్చారని, జూన్ 2న ఏజెన్సీల ముందు ఆయన లొంగిపోవాల్సిందేనని చెప్పారు. కోర్టు తనకు క్లీన్ చిట్ ఇచ్చినట్టు కేజ్రీవాల్ భావిస్తే మాత్రం ఆయనకు చట్టంపై అంతగా అవగాహన లేదనుకోవాల్సి వస్తుందని అన్నారు.



ప్రధాని మోడీకి నమస్కరిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

## ప్రధాని నరేంద్ర మోడీకి వీడుకోలు పలికిన బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, మే11(ప్రభాత ఉదయం) దేశ ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ప్రచారంలో పాల్గొని తిరిగి ఢిల్లీ వెళుతున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని నమస్కరించి వేడుకలు పలికారు.



## ముగిసిన ప్రచారం.. 144 సెక్షన్ అమలు

**మొదటి పేజీ తరువాయి...**

సంబంధించి ఎన్నికల సంఘం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటి వరకు 400 కోట్లకు పైగా విలువగల డబ్బు, మద్యం, వస్తువులను సీజ్ చేసింది. ఎన్నికల నిఘా, భద్రత కోసం రాష్ట్ర పోలీసులతో పాటు, 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా పెట్టింది. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు పాల్గొననున్నారు. ఈనెల 13న తెలంగాణలో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో అన్ని ఏర్పాట్లు చేసింది ఎన్నికల కమిషన్. రాష్ట్రంలో మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్లు ఉండగా. ఇందులో సగానికి పైగా మహిళా ఓటర్లే ఉన్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలకుగాను 13 నియోజక వర్గాల్లో మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల 809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్లలో ఎండలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని సూచించింది ఎన్నికల సంఘం. 9,900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన ఎన్నికల సంఘం, అలాంటి ఏరియాల్లో ప్రత్యేక బలగాలతో నిఘా పెట్టేలా ప్లాన్ చేసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగనుంది. రాష్ట్రంలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలను నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఎన్నికల సంఘం.. అలాంటి ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగాలని నిర్ణయించింది. రాష్ట్ర పోలీసులతో పాటు ఎన్నికల విధుల్లో భాగంగా కేంద్రం నుండి 175 కంపెనీలు విధుల్లో ఉండనున్నాయి. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల్లో వ్యయ పరిశీలకులుగా 14 మందిని నియమించారు. జనరల్ పరిశీలకులుగా 17 మందిని నియమించారు. ఇక హోమ్ ఓటింగ్ కోసం 23,247 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకోగా. ఇందులో 21,651 మంది ఓటు వేశారు. ఇక ఇవాల్టి వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా లక్ష 80 వేలకు పైగా ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఎన్నికలో టెక్నాలజీని కూడా ఈసారి బాగానే వినియోగిస్తున్నారు. సువిధ, సి విజిల్ యాప్?లతో పాటు 1950 కాల్ సెంటర్ అందుబాటులో ఉంచారు. నేటితో ప్రచారానికిని గడువు ముగుస్తుంది. మిగిలే ఒక్క రోజు చాలా కీలకం కావడంతో అధికారులను ఎన్నికల సంఘం మరింత అప్రమత్తం చేసింది.



## ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే కేసీఆర్‌దే రాజ్యం

**మొదటి పేజీ తరువాయి...**

గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల తరఫున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని తెలిపారు.కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ పై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మత పిచ్చి ఉన్నోడు..ఎంపీగా అవసరమా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. పదేళ్ళలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని మండిపడ్డారు. మే11వ తేదీ శనివారం హుజురాబాద్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు.అయోధ్య గుడి కట్టినం ఓటయ్యాలని బీజేపీ నాయకులు అంటున్నారని.. మరి, కేసీఆర్ కూడా యాదాద్రి గుడి, ఆధునిక గుడులు, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కేటీఆర్ చెప్పారు. హ్యాండ్లూమ్, పవర్ లూం బోర్డులను రద్దు చేశారని విమర్శించారు. రౌశిక్ రెడ్డి కోడిగిత్త లాగా అసెంబ్లీలో రేవంత్ రెడ్డికి చెమటలు పెట్టిస్తున్నాడని.. బండి ఏం పీకాడు.. అమిత్ షా చెప్పులు మోసుడు తప్ప అని దుయ్యబట్టారు. 5ఏళ్లు గాలి తిరుగులు తిరిగినోడు, మతం పేరు మీద మ్యాజిక్ లు చేసేటోళ్లు ఎంపీగా అవసరమా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో10 నుంచి 12 ఎంపీలను గెలిపిస్తే.. 6 నెలల్లో రాష్ట్ర రాజకీయాలను శాసిస్తామని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని కోరారు. ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చారా అని ప్రశ్నించారు. రూ.500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందా.. తులం బంగారం వచ్చిందా అని అడిగారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాటం చేయాలని, అలా పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలని చెప్పారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు రక్ష అని వినోద్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ సమస్యలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ అవసరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో వినోద్ కుమార్,హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించండి



మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో శనివారం జరిగిన కాంగ్రెస్ బైక్ ర్యాలీలో పాల్గొన్న సామ ఇంద్రపాల్ రెడ్డి, తదితరులు



బైక్ ర్యాలీ కి ముందు కాంగ్రెస్ నాయకులు. పలుగు చెరువు మహేష్ తదితరులు

బుద్వేల్, మే11(ప్రభాత ఉదయం) : పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజయిన శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్ , మైలార్ దేవ్ పల్లి డివిజన్ లలో ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ లో ఆ పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ పలుగు చెరువు మహేష్, డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రంజిత్ రెడ్డిని చేవెళ్ల ఎంపీగా గెలిపించాలని కోరారు. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అన్నారు. దేశంలో ప్రజలందరికి సమాన హక్కులు , స్వేచ్ఛ ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాలన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. బైక్ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు పి ఉమామహేశ్వరి, దుంబాల ఝాన్సీ రెడ్డి తోపాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో.....

మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో అపార్టీ ఎన్నికల కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్ రెడ్డి , డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలను కలియ తిరుగుతూ సాగిన బైక్ ర్యాలీ లో వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు. బైక్ ర్యాలీలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి , నాయకులు ఆడికె అర్జున్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ. సదాలక్ష్మి

# కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి: పి మల్లేష్ యాదవ్



ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తున్న పి మల్లేష్ యాదవ్

బుద్వేల్, మే11(ప్రభాత ఉదయం) : చేవెళ్ల ఎంపీగా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ పొన్న మోని మల్లేష్ యాదవ్ కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజయిన శనివారం ప్రేమావతిపేట్, భవాని కాలనీ పరిసర భస్తీలలో మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో స్లిప్పులను పంపిణీ చేశారు. ఈనెల 13న జరిగే పోలింగ్ లో పెద్ద ఎత్తున ప్రజలు ఓటు వేయాలన్నారు. బీజేపీ ద్వారానే దేశాభివృద్ధి అని గుర్తు చేశారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామి దేశంగా చూడాలంటే బీజేపీ ని గెలిపించి ప్రధానిగా నరేంద్ర మోడీని చూడాలన్నారు.



ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తున్న బీజేపీ కార్యకర్తలు



రాజీవ్ గృహకల్ప ఫేస్ -1లో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బి లలితా రెడ్డి

## చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపిస్థాం: బి లలితా రెడ్డి

రాజేంద్రనగర్, మే11(ప్రభాత ఉదయం ఉదయం) చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బి లలితా రెడ్డి అన్నారు. శనివారం మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మి గూడ రాజీవ్ గృహకల్ప ఫేస్ -1 లో కాంగ్రెస్ నాయకురాల్లు రాధిక,అలివేలమ్మ, నవనీత,ఉమాదేవి లతో కలిసి ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా లలితా రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ పేదల సంక్షేమం కోసం కృషి డాక్టర్ రంజిత్ రెడ్డి గత ఐదేళ్లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.

## రంగారెడ్డి జిల్లాకు చెందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎంపీగా గెలిపించండి

### మేకల వనితా దామోదర్ రెడ్డి

బుద్వేల్, మే11(ప్రభాత ఉదయం): చేవెళ్ల పార్లమెంటులో ఎంపీగా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి హైదర్ గూడ పరిసర బస్తీలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ ఉండాలని, చేవెళ్లలో కొండా విశ్వేశ్వరరెడ్డి ఎంపీ గా గెలవాలని రంగారెడ్డి జిల్లా ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టారన్నారు.



హైదర్‌గూడలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి



అధికారులకు సూచనలు చేస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

## మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి

### ఎనిమిది అసెంబ్లీ పరిధిలో మొత్తం 3459 పోలింగ్ కేంద్రాలు.. మొత్తం 3796 టీములు

### పర్యవేక్షించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు.. రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక

రాజేంద్రనగర్,మే11(ప్రభాత ఉదయం): ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పూర్తి చేశారు. శనివారం రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ థర్డ్ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా ర్యాండమైజెషన్ ను నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులను,ఓ.పీ.ఓలతో కూడిన బృందాలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం కలెక్టర్ శశాంక పరిశీలకుల దృష్టికి తెచ్చారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ పరిధిలో మొత్తం 3459 పోలింగ్ కేంద్రాలు ఉండగా,మొత్తం 3796 టీములను పోలింగ్ విధుల కోసం నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను,ఒక దివ్యాంగుల బృందం,ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజెషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో డీఆర్ఓ సంగీత,ఎన్ఐసి అధికారి స్వర్ణలత,మ్యాన్ పవర్ మ్యానేజ్మెంట్ నోడల్ అధికారి శ్రీలక్ష్మి,ఎన్నికల విభాగం అధికారి సైదులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడిస్తాం

### కాసాని జ్ఞానేశ్వర్ గెలిపిద్దాం: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,మే11 (ప్రభాత ఉదయం) చేవెళ్లలో బడుగు,బలహీన వర్గాల గొంతుక జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలవడం ఖాయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్టయ్య ఆధ్వర్యంలో 200 మంది మహిళలు ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని బీఆర్ఎస్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...పార్టీ కష్టకాలంలో ఉంటే తానున్నానని ముందుకు వచ్చిన కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. విశ్వేశ్వర్‌రెడ్డికి మోదీ,రంజిత్‌రెడ్డికి రేవంత్ అండగా ఉంటే..కాసానికి అండగా..కేసీఆర్,తెలంగాణ ప్రజానీకం ఉన్నదన్నారు. పార్టీ తరపున రంజిత్‌రెడ్డి విశ్వేశ్వర్‌రెడ్డిలను ఎంపీలుగా చేస్తే మోసం చేశారన్నారు. వీరు బీఆర్ఎస్ శ్రేణులను చాలా తక్కువగా అంచనా వేస్తున్నారన్నారు. మోదీ, రేవంత్‌రెడ్డి అండగా ఉన్నారని వాళ్లు విర్రవీగుతున్నారని..వారికి తగిన శాస్తి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవులపల్లి డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు టి.ప్రేమ్ గౌడ్,యువజన విభాగం అధ్యక్షుడు రఘుయాదవ్,ఎమ్మెల్యేను కలిసిన వారిలో శ్రీలత,యాదమ్మ,సువర్ణ,మంజుల,జంగమ్మ, రేణుక,మహాలక్ష్మి, ధనలక్ష్మి, వాసవి,స్వప్న,అరుణ, రాధిక తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

### చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.. సీఎం సోదరుడు కొండల్ రెడ్డి



చివరి రోజు ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి

రాజేంద్రనగర్,మే11 (ప్రభాత ఉదయం) పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని సీఎం సోదరుడు కొండల్ రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పలుకు చెరువు మహేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండల్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వివరించారు. ఇప్పటికే మూడు గ్యారంటీలైనా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల విద్యుత్ ఉచితం, రూ.500 వందలకే గ్యాస్ అమలు చేస్తున్నామని తెలిపారు. మిగతా మూడు గ్యారంటీలు రైతు రుణమాఫి,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు ఎన్నికల తరువాత అమలు చేస్తామని తెలియజేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి బీజేపీ, బీఆర్ఎసలు ఓర్వలేకపోతున్నాయని అన్నారు..రాష్ట్రంలో గడీల పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని,ప్రజలందరికి స్వేచ్ఛ లభించిందని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సమస్యలు చెప్పుకోవాలంటే ఎంతో ఇబ్బందిగా ఉండేదని, ప్రస్తుతం నేరుగా మంత్రులు ముఖ్యమంత్రులతో కూడా తమ సమస్యలు చెప్పి పరిష్కరించుకునే వెసులుబాటు కలిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం రంజిత్ రెడ్డికి చేయి గుర్తుకు మీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కొండల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని,కాంగ్రెస్ వస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఆగస్ట్ 15 లోపు రుణమాఫీ చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను యూపీఏ ప్రభుత్వం రాగానే భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, సోనియగాంధీ అని తెలిపారు. మత పరంగా ఆలోచన చేసే పార్టీ కావాలా..సంక్షేమం చేసే పార్టీ కావాలా ఆలోచించాలని ఓటర్లకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్, లలిత్ వర్రీ,రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి,డివిజన్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్,ప్రవీణ్ యదవ్,సాయి ముదిరాజ్, భారత్ రెడ్డి, శ్యాం,ఉమా మహేశ్వరి,పెండ్యాల శ్రీధర్, మహేందర్,విశాల్,మహేష్,సురేష్,సుభాష్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక

రాజేంద్రనగర్,మే11(ప్రభాత ఉదయం): పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక తెలిపారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. శనివారం రాజేంద్రనగర్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చేవెళ్ళ డిసిపి శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ శశాంక పోలింగ్,కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు. సందర్భంగా శశాంక మాట్లాడుతూ... ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ఓటరు కార్డు లేకపోయినా,ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర 13 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదానిని వెంట తెచ్చుకుని ఓటు వేయవచ్చని సూచించారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని,వాస్తవానికి ప్రతీసారి సాయంత్రం 5.00 గంటల వరకే పోలింగ్ గడువు ముగిసేదని, ఈసారి దానిని మరో గంట పాటు పొడిగించడం జరిగిందన్నారు. నిర్ణీత సమయంలోపు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వారికి సైతం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటి చెప్పాలని సూచించారు. జిల్లాలో పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రచార,అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకించి ఇదివరకటి ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదైన అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందన్నారు. ఓటర్లకు 99.23 శాతం మేరకు ఓటరు సమాచార స్లిప్పులను బీ.ఎల్.ఓల నేతృత్వంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారని చెప్పారు. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా పోలింగ్ కు 72 గంటల ముందు నుండి నిఘాను ముమ్మరం చేయించామని,నిఘా బృందాల సంఖ్యను రెట్టింపు చేసి విస్తృత తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్)గా పరిగణించబడే పోలింగ్ కు 48 గంటల ముందు ప్రచార కార్యక్రమాలు నిషేధమని, రాజకీయ ప్రకటనలు ప్రచురించదల్చిన వారు కూడా ముందస్తుగా ఎం.సీ.ఎం.సీ ద్వారా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 2877 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు నీడ అందించేలా టెంట్లు,టాయిలెట్,ర్యాంపు,వీల్ చైర్,తాగు నీరు,ఫ్యాన్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. సమస్యాత్మక,అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా,సీ.సీ కెమెరాల నిఘా నీడలో పోలింగ్ జరిపేలా ఏర్పాట్లు చేశామన్నారు. అంతే కాకుండా, 216 మంది సూక్ష్మ పరిశీలకులు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సేవలందిస్తారని తెలిపారు. కాగా చేవెళ్ళ లోక్ సభ నియోజకవర్గంలో మొత్తం 29 లక్షల 38 వేల 370 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈసారి కూడా ఎలక్షన్ కమిషన్ 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లు,దివ్యంగ ఓటర్లకు ఇంటి నుండే ఓటు వేసేందుకు వీలుగా వెసులుబాటు కల్పించిందని,ఈ మేరకు జిల్లాలో 994 మంది తమ తమ ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. పోలింగ్ కేంద్రాల సంఖ్యకు అనుగుణంగా ర్యాండమైజెషన్ ద్వారా ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంలను తరలించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచడం జరిగిందని,ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. పోటీలో 43 మంది అభ్యర్థులు ఉన్నందున పోలింగ్ కోసం మూడు చొప్పున బ్యాలెట్ యూనిట్లు వినియోగిస్తున్నామని అన్నారు. పోలింగ్ కేంద్రాల సంఖ్య కంటే 25 శాతం అదనంగా లెక్కిస్తూ (రిజర్వు) బ్యాలెట్ యూనిట్లు 10757, కంట్రోల్ యూనిట్లను 3591 కేటాయించడం జరిగిందని,వి.వి.ప్యాట్లు 4008 కేటాయించామని అన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం పీ.ఓలు,ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలతో కూడిన బృందాల ర్యాండమైజేషన్ పూర్తయ్యిందని,పోలింగ్ సామాగ్రితో ఆదివారం ఈ బృందాలు తమకు కేటాయించబడిన పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారని తెలిపారు. ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షించేందుకు వీలుగా (256) సెక్టార్లను ఏర్పాటు చేస్తూ, ఎస్.ఎస్.టీ,ఎఫ్.ఎస్.టీ బృందాలను నియమించామని,ఎన్నికలు ముగిసేంత వరకు అనుక్షణం ఈ బృందాలు నిఘా ఉంచుతాయని అన్నారు. సైలెన్స్ పీరియడ్ కు సంబంధించిన నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని సూచించారు. శేరిలింగంపల్లి నియోజక వర్గానికి సంబంధించి జీఎంసి బాలయోగి స్పోర్ట్స్ స్టేడియంలో,మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గుర్రంగూడలోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజ్ లో,రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల బండారి శ్రీనివాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నందు డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్,వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి వికారాబాద్ లోని మేరీ ఎ.నాట్స్ స్కూల్ నందు డిస్ట్రిబ్యూషన్ సెంటర్,తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి తాండూర్ లోని సెయింట్ మార్క్స్ ఇంటర్నేషనల్ హైస్కూల్ నందు డిస్ట్రిబ్యూషన్ సెంటర్,పరిగి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పరిగిలోని మినీ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న డిసిపి సిహెచ్ శ్రీనివాస్, చిత్రంలో కలెక్టర్ శశాంక్

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు..

### రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేస్తున్నామని,ఐదెంచెల బందోబస్తు ఏర్పాట్లు ఉంటాయని,సెక్టార్ ఆఫీసర్సు,పోలీసు బృందాలతో కూడిన టీములు,క్విక్ రెస్పాన్స్ టీములు,ఎ.సి.పి.ల స్థాయిలో స్ట్రైకింగ్ ఫోర్సు,డిసిపి,సిపి,ఎడిజి స్థాయిలలో పర్యవేక్షణ ఉంటుందని డీసీపీ శ్రీనివాస్ వివరించారు. చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు చేవెళ్ళ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో రూ.10 కోట్ల 70 లక్షల 16 వేల 937 నగదు,రూ.1,76,12,006 లక్షల విలువ చేసే మద్యం,రూ. 5,05,03,026 విలువ చేసే 1846.8203 కిలోల గంజాయి,రూ. 31,14,44,388 విలువ చేసే బంగారు,30,34,700 విలువ చేసే సిల్వర్ ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలను పాటించాలని,శనివారం సాయంత్రం 6 గంటల అనంతరం బహిరంగ ప్రచారం నిషేధమని స్పష్టం చేశారు. బల్క్ ఎస్ఎంఎస్ లు,వాయిస్ మెస్సేజ్ లు,రికార్డెడ్ వాయిస్ లు పంపడం, బాణాసంచా కాల్చడం నిషేధమని,స్థానికేతరులు తమతమ ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది,ఓటర్లు మినహా ఇతరులెవరూ లోనికి వెళ్లకూడదని,అభ్యర్థులు, ఏజెంట్లు కూడా నిబంధనలను పాటించాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

# ప్లే ఆఫ్స్‌లో కోల్‌కతా

## ముంబయి ఘోర పరాజయం

**ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఐపీఎల్ 60వ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ పరాజయం పాలయ్యింది. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌ని 16 ఓవర్లకు కుదించారు. టాస్ గెలిచి బౌలింగ్ తీసుకున్న ముంబయి.. కోల్‌కతాని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది.. ఇక.. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత ఓవర్లలో 157 పరుగులు చేసింది. దీంతో ముంబయి టార్గెట్ 158 పరుగులు ఉంది. బ్యాటింగ్‌లో ముంబయి పెద్దగా ఇంపాక్ట్ చూపలేకపోయింది. దీంతో 18 పరుగుల తేడాతో కోల్‌కతా విజయం సాధించింది. ఇక.. 12 మ్యాచ్‌లు ఆడిన కోల్‌కతా.. 9 మ్యాచ్‌లు గెలిచింది. పాయింట్స్ పట్టికలో టేబుల్ టాపర్‌గా నిలిచి.. 18 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌కి దూసుకెళ్లింది.**






ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఐపీఎల్ 60వ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ పరాజయం పాలయ్యింది. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌ని 16 ఓవర్లకు కుదించారు. అయితే.. టాస్ గెలిచి బౌలింగ్ తీసుకున్న ముంబయి.. కోల్‌కతాని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది.. ఇక.. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత ఓవర్లలో 157 పరుగులు చేసింది. దీంతో ముంబయి టార్గెట్ 158 పరుగులు ఉంది. బ్యాటింగ్‌లో ముంబయి పెద్దగా ఇంపాక్ట్ చూపలేకపోయింది. దీంతో 18 పరుగుల తేడాతో కోల్‌కతా విజయం సాధించింది. ఇక.. 12 మ్యాచ్‌లు ఆడిన కోల్‌కతా.. 9 మ్యాచ్‌లు గెలిచింది. పాయింట్స్ పట్టికలో టేబుల్ టాపర్‌గా నిలిచి.. 18 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌కి దూసుకెళ్లింది. కాగా, ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ (40), రోహిత్ శర్మ (19), సూర్య కుమార్ యాదవ్ (11), తిలక్ వర్మ (32), హార్దిక్ పాండ్యా ( 2), టిమ్ డేవిడ్ (0), వధేరా (3), నమాన్ ధిర్ (17) పరుగులు మాత్రమే చేయగా.. పీయూష్ చావ్లా 1, కాంబోజ్ 2 నాటౌట్‌గా నిలిచారు. కాగా, చివరలో తిలక్ వర్మ దంచికొడుతున్న తరుణంలో హర్షిత్ రాణా వేసిన బాల్‌కి బౌండరీ బాదబోయి కీపర్ ఫిల్ సాల్ట్ చేతికి



అడ్డంగా చిక్కాడు.. దీంతో ముంబయి ఆట అంతటితో ముగిసినట్టు అయ్యింది.. ఆ తర్వాత వచ్చిన టెయిలెండర్స్ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు.. ఇక.. అంతకుముందు ఆలస్యంగా మొదలైన మ్యాచ్‌లో కోల్‌కతా ఆదిలోనే కష్టాల్లో పడింది. ముంబయి ఇండియన్స్ పేసర్ల విజృంభణతో 10 పరుగులకే ఓపెనర్లు వికెట్లు కోల్పోయింది. తొలి ఓవర్‌లోనే డేంజరస్ ఫిలిప్ సాల్ట్(6)ను తుషార వెనక్కి పంపాడు. ఈ సీజన్‌లో భీకర ఫామ్‌లో ఉన్న సునీల్ నరైన్(0)ను బుమ్రా బౌల్డ్ చేశాడు. దాంతో, నరైన్ గోల్డెన్ డక్‌గా పెవిలియన్ చేరాడు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన వెంకటేశ్ అయ్యర్(42) కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(7)తో కీలక పరుగులు చేశాడు. ముంబయి అంటేనే విరుచుకుపడే వెంకటేశ్ సారథితో కలిసి మూడో వికెట్‌కు 30 రన్స్ జోడించారు. అయితే.. ఐదో ఓవర్ తొలి బంతికే అయ్యర్‌ను బౌల్డ్ చేసి కోల్‌కతాను మరింత కష్టాల్లోకి నెట్టాడు. ఆ తర్వాత వచ్చిన నితీశ్ రానా(33), ఆండ్రూ రస్సెల్(24) వేగంగా ఆడి ఐదో వికెట్‌కు 39 రన్స్ రాబట్టారు. ఆఖర్లో రింకూ సింగ్(20) తన స్టయిల్లో మెరుపులు మెరిపించాడు. బుమ్రా 16వ ఓవర్లో రింకూను ఔట్ చేసినా.. రమన్‌దీప్ సింగ్(17 నాటౌట్) ఆరో బంతిని సిక్సర్‌గా మలిచాడు. దాంతో, కోల్‌కతా 7 వికెట్ల నష్టానికి 157 రన్స్ చేయగలిగింది. ముంబై బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(239), పీయూష్ చావ్లా(228)లు రెండేసి వికెట్లు పడగొట్టారు..



# ఇదే నా చివరి ఐపీఎల్..

## రోహిత్ శర్మ సంచలన వీడియో

ముంబై ఇండియన్స్‌కు ఐపీఎల్ 2024 సీజన్ మరచిపోలేనిది. ఎందుకంటే సీజన్ ప్రారంభానికి నెలరోజుల ముందు, ఫ్రాంచైజీ తన కొత్త కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యాను నియమించింది. తీవ్ర వివాదం రేపిన తర్వాత ఐదుసార్లు ముంబైకి టైటిల్ గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మ స్థానంలో గుజరాత్ జట్టు నుంచి హార్దిక్ పాండ్యాను తీసుకున్నారు. ఫ్రాంచైజీ నిర్ణయంతో సొంత అభిమానులు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక ఐపీఎల్ 2024 ప్రారంభం అయిన తర్వాత ముంబై జట్టుపై ఈ నిర్ణయం తీవ్రంగా ప్రభావం చూపిందని చెప్పాలి. మెరుగైన ప్రదర్శనలు ఇవ్వకుండానే ప్లేఆఫ్ రేసు నుంచి ఇప్పటికే తప్పుకుంది. అయితే, తన కెప్టెన్సీ గురించి ఎక్కడ పెద్దగా మాట్లాడని రోహిత్ శర్మ.. తాజాగా కేకేఆర్ కోచ్ తో మాట్లాడుతూ ఇదే తనకు చివరి ఐపీఎల్ అంటూ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌కు ముందు, రోహిత్ శర్మ-కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌లు మాట్లాడుకుంటున్న వీడియో దృశ్యాలను కేకేఆర్ సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇందులో రోహిత్ శర్మ తనను కెప్టెన్సీ నుంచి తొలగించడం గురించి అసంతృప్తిని వ్యక్తంచేశాడు. సంబంధిత వీడియో రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ అన్ని విషయాలు మారుతున్నాయని అభిషేక్ నాయర్ తో చెప్పడం కనిపించింది. అలాగే, ఇది తనకు చివరి ఐపీఎల్ అని కూడా చెప్పడంతో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. " ఏక్ ఏక్ చీజ్ చేంజ్ హెూ రహా హై...వో ఉంకే ఊపర్ హై...జో భీ హై వో మేరా ఘర్ హై భాయ్, వో టెంపుల్ జో హై నా మైనే బాన్‌వాయా హై (అంతా ఒక్కొక్కటిగా మారుతోంది... అది వారిపైనే.. ఏది ఏమైనప్పటికీ, ఇది నా ఇల్లు.. ఇది నేను నిర్మించిన ఆలయం) అంటూ వీడియో చివరలో "భాయ్ మేరా క్యా మేరా టు యే లాస్ట్ హై (ఇదే నా చివరిది)" అని పేర్కొన్నాడు. అంటే ఐపీఎల్ లో రాబోయే సీజన్ లో రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరఫున కనిపించే అవకాశాలు లేనట్టేనని తెలుస్తోంది.



# పూజ సరికొత్త ప్రయాణానికి సిద్ధం

దక్షిణాదితోపాటు.. ఇటు బాలీవుడ్‌లోనూ ఇప్పటికే తానెంటో నిరూపించుకుంది కథానాయిక పూజా హెగ్డే. గతేడాది 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' చిత్రంతోనే సరిపెట్టుకున్న ఈ భామ.. ఇప్పుడు ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఆమె, అహాన్ శెట్టి జంటగా నటిస్తున్న చిత్రం 'సంకీ'. అద్నాన్ షేక్, యాసిర్ ఝూ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. 'ఈ సినిమాతో పూజా హెగ్డే సరికొత్త ప్రయాణం ఆరంభం కానుంది. జూన్‌లో ఈ సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా ఈ సినిమాకు కీలకమైన యాక్షన్ సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. దీని కోసం ముంబయిలో భారీ బ్జడెట్‌తో సెట్‌ను సిద్ధం చేసింది చిత్రబృందం. ఇందులో అహాన్, పూజ మధ్య కెమిస్ట్రీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండబోతుంద'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రేమకథా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల కానుంది.


# గబ్బర్ సింగ్ కథపై ఆసక్తి చూపని పవన్

## ఆనాటి స్మృతులు నెమరేసుకున్న నటుడు

టాలీవుడ్‌లో ఓ ట్రెండ్ సెట్ చేసిన చిత్రం 'గబ్బర్ సింగ్' . మండుటెండలో బాక్సాఫీసు వద్ద కురిపించింది వసూళ్ల వర్షం. 'నాక్కొంచెం తిక్కుంది.. కానీ దానికో లెక్కుంది' అంటూ పవన్ కల్యాణ్ మాటల తూటాలు పేలుస్తుంటే ఉప్పొంగిపోయింది అభిమానగణం. ఈ హంగామాకు 12 ఏళ్లు. 2012 మే 11న విడుదలైందీ సినిమా. మరి, ఈ సూపర్‌హిట్ మూవీలో నటించేందుకు పవన్ ముందుగా ఆసక్తి చూపించలేదనే సంగతి మీకు తెలుసా..? పవన్ అప్పట్లో తెర వెనుక విశేషాలు పంచుకున్నారు. 'గబ్బర్ సింగ్' చిత్రాన్ని తప్పని పరిస్థితుల్లో చేయాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. 'దబాంగ్' రీమేక్ నేను చేస్తే బాగుంటుందంటూ ఆ చిత్రం విడుదలైన 2- 3 నెలల తర్వాత నాకు చూపించారు. అది చూశాక ఇలాంటి సినిమాలో నేనెలా నటించాలో నాకు అర్థం కాలేదు. ఈ చిత్ర కథనమంతా



సల్మాన్‌ఖాన్ వ్యక్తిత్వానికి తగ్గట్టుగా ఉంటుంది. చాలా సినిమాల్లో చూపించినట్టు ఇందులోనూ తల్లి, కొడుకు కథే కదా.. కొత్తదనం ఏముంది..? అని అనిపించి, నేను చేయలేనన్నా. కానీ, కొన్ని రోజుల తర్వాత తక్కువ బడ్జెట్‌లో త్వరగా పూర్తయ్యే ఓ చిత్రం చేయాలని నిర్ణయించుకున్నా. అదే సమయంలో 'దబాంగ్' గుర్తొచ్చి మరోసారి చూశా. ఆ రీమేక్‌లో నటించేందుకు సిద్ధమయ్యా. ఈ చిత్రంలోని పోలీసు (కథానాయకుడు) పాత్ర ఎలా ఉండాలో నేనే డిసైడ్ చేశా. ఇందులో హీరో తన వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటాడు. కానీ, డ్రెస్సింగ్ స్టైల్, వ్యవహార శైలి చాలా విభిన్నంగా ఉంటాయి. 'గుడుంబా శంకర్'లోని ఓ సన్నివేశంలో నేను చేసిన పోలీసు పాత్రను ఇందుకు స్ఫూర్తిగా తీసుకున్నా' అని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సినిమాలోని నా పాత్ర పేరు వెంకటరత్నం నాయుడు అయినా అందరూ 'గబ్బర్ సింగ్' అంటుంటారు. ఈ పేరు పెట్టడానికి కారణం.. ఒకప్పుడు ఓల్డ్ సిటీలో ఉన్న ఓ పోలీసు అధికారి. అప్పట్లో అందరూ ఆయన్ను గబ్బర్ సింగ్ అని పిలిచేవారు. ఆయన్ను నేను చూశా. కానీ, పరిచయం లేదు. ఆ పేరు నాకు చాలా నచ్చింది. అలా ఈ చిత్రంలోని పోలీసు పాత్ర చూశాక దానికి 'గబ్బర్ సింగ్' పేరైతేనే సరిపోతుందని ఫిక్స్ అయ్యా అని వివరించారు. ఈ చిత్రంలోని ఓ సీన్‌లో పవన్ స్థానంలో దర్శకుడు హరీశ్ శంకర్ కనిపించారనే విషయం చాలామందికి తెలియకపోవచ్చు. ప్రత్యేక గీతం 'కెవ్వుకేక' పూర్తవగానే చెక్ పోస్ట్ చిత్రీకరించిన సీన్ ఒకటుంది. రెప్పపాటు కాలం కనిపించే ఆ షాట్‌లోనే హరీశ్ కనిపిస్తారు. తీక్షణంగా పరిశీలిస్తేనేగానీ అక్కడుంది పవనా, హరీశా? అని గుర్తించలేం. అంతగా మాయచేశారు. సినిమా విజయంలో సంగీతం ప్రధాన పాత్ర పోషిస్తుందనడానికి 'గబ్బర్ సింగ్' చక్కని ఉదాహరణ. దేవిశ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ ఇప్పటికీ మ్యాజిక్ చేస్తూనే ఉంటుంది. అప్పటికి వరుస పరాజయాల్లో ఉన్న శ్రుతి హాసన్‌ను హీరోయిన్‌గా ఓకే చేసి, పవన్ ఆమె కెరీర్‌ని టర్న్ చేశారు. ఈ సినిమా కంటే ముందు పవన్‌కు హరీశ్ ఓ స్టోరీ చెప్పారు. దానికి 'రొమాంటిక్ రిషి' అనే పేరు అనుకున్నారు. అదే రవితేజ హీరోగా వచ్చిన 'మిరపకాయ్'. రూ. 30 కోట్ల బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ చిత్రం 306 కేంద్రాల్లో 50 రోజులకుపైగా, 65 కేంద్రాల్లో 100 రోజులకుపైగా ప్రదర్శితమై, రికార్డు నెలకొల్పింది.



# అంతా ఓటేయడానికి వెళ్లారా


## ఎవరు గెలిస్తే నాకేంటి అంటున్న నాగ్ అశ్విన్

ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం కల్కి 2898 ఏడీ'. ఈ సినిమా నిర్మాత స్వప్నదత్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సరదా పోస్ట్‌లు పెడుతుంటారు. తాజాగా 'కరెంట్ ఎఫైర్స్ ఆఫ్ వైజయంతి' అంటూ నాగ్ అశ్విన్‌కు తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. 'కల్కి' సీజీ వర్క్ చేస్తున్న వారంతా ఓటువేయడానికి హైదరాబాద్ నుంచి వాళ్ల ఊర్లకు వెళ్లారు ఇప్పుడెలా' అని నాగ్ అశ్విన్ అనగా.. 'ఎవరు గెలుస్తారేంటి' అని స్వప్న అడిగారు. దానికి ఆయన సరదాగా బదులిస్తూ..'ఎవరు గెలిస్తే నాకెందుకండీ.. నా సీజీ షాట్స్ ఎప్పుడు వస్తాయో అని నేను ఎదురుచూస్తున్నా' అన్నారు. దీంతో 'కల్కి' గ్రాఫిక్స్ వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు అర్థమవుతోంది. మరోవైపు ఈ చిత్రాన్ని జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈలోగా వర్క్ అంతా పూర్తి చేయాలని మూవీ యూనిట్ ప్రయత్నిస్తుంది. భారీ బడ్జెట్‌తో సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీని కాన్సెప్ట్ గురించి దర్శకుడు ఒక సందర్భంలో మాట్లాడుతూ..'మహాభారతంతో మొదలై.. క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథ ఇది. మొత్తం ఆరు వేల ఏళ్ల వ్యవధిలో ఈ కథ విస్తరించి ఉంటుంది. గతం, భవిష్యత్తుతో ముడిపడిన కథ కాబట్టి అందుకు తగ్గట్టుగా ఆయా ప్రపంచాల్ని సృష్టించడానికి ప్రయత్నించాం' అన్నారు.

# బాహుబలి..యానిమేటెడ్ సీరిస్

## ప్రత్యేక వీడియో సందేశం ఇచ్చిన రాజమౌళి

భారత సినిమా స్థాయిని పెంచిన 'బాహుబలి' తాజాగా యానిమేటెడ్ సిరీస్‌గా ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. మే 17 నుంచి డిస్నీహాట్‌స్టార్ వేదికగా ఇది ప్రసారం కానుంది. ఈ సందర్భంగా రాజమౌళి ఇన్‌స్టా వేదికగా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసి అభిమానులకు సందేశమిచ్చారు.'బాహుబలి సిరీస్‌ను ఇంకా కొనసాగించండి అని ఎన్నోమంది అభిమానులు అడిగారు. వారందరి కోసం 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్'ని రూపొందించడం చాలా సంతోషంగా ఉంది. ది లెజెండ్ ఆఫ్ హనుమాన్‌కు పనిచేసిన గ్రాఫిక్ ఇండియాతో కలిసి దీన్ని రూపొందించాం. 9 ఎపిసోడ్‌లతో ఈ సిరీస్ మీ ముందుకు వస్తోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. మీ అందరికీ ఇది నచ్చుతుందని ఆశిస్తున్నా' అని చెప్పారు. ఈ సిరీస్ తెలుగుతో పాటు మరో ఆరు భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇక ఇటీవల మీడియా సమావేశంలో రాజమౌళి ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ.. 'బాహుబలిని థియేటర్‌లో దాదాపు 10 కోట్ల మంది మాత్రమే చూశారు. మిగతా వాళ్లు టెలివిజన్, ఓటీటీలో చూసి ఉంటారు. ప్రతిఒక్కరూ సినిమాను ఏదో ఒక మాధ్యమం ద్వారా చూస్తారు. అందరూ రెగ్యులర్ సినిమాలు మాత్రమే చూడరు. కేవలం యానిమేషన్ మూవీలను మాత్రమే ఆస్వాదించే వాళ్లూ ఉంటారు. ఆ ఆలోచనతోనే బాహుబలి యానిమేటెడ్ సిరీస్‌ను తీసుకొస్తున్నాం' అని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి.. మహేశ్ బాబు ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన సన్నద్ధమవుతున్నారు. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.




Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.